ప్రతి పంచాయతీకి ప్రత్యేక కార్యదర్శి

- ఆచరణ దిశగా ప్రభుత్వం అడుగులు
- దశాబ్దాలుగా నెరవేరని అంశాన్ని నిజం చేసిన సీఎం జగన్
- గ్రామాల్లో ఇక నుంచి వేగంగా అభివృద్ధి, సమస్యల పరిష్కారాలు



పూర్తి స్థాయి బాధ్యతల నిర్వహణకు మేము సిద్ధం అంటున్న రామచంద్రపురం మండల కార్యదర్శులు

రామచంద్రపురం రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మరో ఘనతను సొంతం చేసుకుంది. దశాబ్దాలుగా ఇన్‌చార్జి కార్యదర్శుల ఏలుబడిలో సాగిన పంచాయతీ పాలన ఇక నుంచి పరుగులు పెట్టనుంది. ప్రతి నాలుగైదు పంచాయతీలకు ఒకే కార్యదర్శి విధులు నిర్వహించే పరిస్థితులు ఇప్పటి వరకు నెలకొన్నాయి. దీంతో సమస్యల పరిష్కారానికైనా, అభివృద్ధి పనుల నిర్వహణకైనా సిబ్బందికి, పాలక వర్గాలకు, కార్యదర్శులకు సమన్వయం కుదరక ఆలస్యానికి దారి తీసేది. దీంతో ప్రభుత్వం గత నెల 15న జీఓ నెం.11 విడుదల చేసింది. దీని ప్రకారం 500 జనాభా పైబడిన ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శి ఉండాలి. ప్రస్తుతం అధికారులు ఈ జీఓ అమలు దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రతి సచివాలయానికి 10 ఉద్యోగులను ప్రత్యేక నియామకం ద్వారా నియమించడంతో వీరిలో గ్రేడ్–5 పంచాయతీ కార్యదర్శులకు గ్రామాల పూర్తి బాధ్యత అప్పగించడానికి మార్గం సులభమైంది. ఈ చర్యలపై అటు ప్రజాప్రతినిధులు, ఇటు ప్రజలు, ఉద్యోగులు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రామచంద్రపురం నియోజకవర్గంలోని 77 పంచాయతీలకు గాను ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న గ్రేడ్–1 నుంచి గ్రేడ్–4 పంచాయతీ కార్యదర్శులకు కాకుండా గ్రేడ్–5 పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగిస్తూ ఆయా ఎంపీడీఓలు ఉత్తర్వులు అందజేశారు. రామచంద్రపురం మండలంలో భీమక్రోసుపాలెం కుండ్ల ప్రసాదరెడ్డి, అన్నాయిపేట ఆకుల వెంకటేశ్, మాలపాడు కానెం పెదచిన్నిబాబు, ఆదివారపుపేట కొల్లి లక్ష్మణరావు, బాపనయ్యచెరువు గాడా మహేష్, ఓదూరు పంపన లక్ష్మీనారాయణ, తోటపేట కోట వెంకటరామకృష్ణ, ఏరుపల్లి ఇమందు వి. సత్యదుర్గాప్రసాద్, తాడిపల్లి నామా త్రిచరణ్, కాపవరం గోనెల దుర్గాప్రసాద్, కె.గంగవరం మండలంలోని అద్దంపల్లి ఎస్. సతీష్ కుమార్, కుడుపూరు దువ్వ శాంతికుమారి, పాణింగపల్లి కోడి పండు, తాళ్లపోడు కె. వెంకటలక్ష్మి, గుడిగళ్లభాగ ఎం. నాగేశ్వరరావు, ఊడిమూడి బి. రమ్యసుధ, యండగండి కె. జెమ్మి, కాజులూరు మండలం చేదువాడ బీఏఎల్ సత్యవతి, ఐతపూడి సువ్వాడ మణికంఠ, పెదలంక సింగవరపు సురేష్, తనుమల్ల గుగ్గిలోతు అనిత, ఒంటితాడి పెయ్యల పద్మ, మతుకుమిల్లి కె. మేరీకుమారి, తర్లంపూడి ఎస్ దుర్గారవికుమార్, తర్లంపూడి మామిడాడ సేవా ఇషాంత్, ఉప్పుమిల్లి ఏరేటి శ్రుతి, నామవారిపాలెం ఎస్ మధుమోహన్‌లకు బాధ్యతలు అప్పగించారు.

పారదర్శక పాలనకు కట్టుబడి ఉంటాం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత పారదర్శకంగా సచివాలయ ఉద్యోగులుగా మా నియామకం చేపట్టారు. దానికనుగుణంగానే గ్రామాల అభివృద్ధిలో మా శక్తి వంచన లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహిస్తాం.

– పంపన లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి, ఓదూరు

పాలనలో వేగం పెరుగుతుంది



పంచాయతీల పాలన ఇన్‌చార్జిల వ్యవస్థతో నెమ్మదించిన మాట వాస్తవం. ఒక్కొక్కరికీ నాలుగైదు పంచాయతీల పాలన అప్పగించడం వలన అన్ని పంచాయతీలకు న్యాయం చేయలేని పరిస్థితులు ఉండేవి. ఈ రోజు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పాలనలో వేగం పెరుగుతుంది. పాలక వర్గంతో నిత్యం అందుబాటులో ఉండటం ద్వారా సమస్యల పరిష్కారాలకు కూడా వేగవంతంగా అవుతాయి.

– వలివేటి సూర్య సుబ్రహ్మణ్యం, గ్రేడ్–1 పంచాయతీ కార్యదర్శి, ద్రాక్షారామ

ఫిర్యాదులపై సకాలంలో స్పందించాలి

- జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు
- సీ–విజిల్ టీం నాయకులు, సభ్యులతో భేటీ



సీ–విజిల్ టీం నాయకులకు అవగాహన కల్పిస్తున్న రాంబాబు

మండపేట: సీ–విజిల్ యాప్ ద్వారా అందే ఫిర్యాదులపై సంబంధిత అధికారులు సకాలంలో స్పందించాలని జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా నోడల్ అధికారి రాంబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని మూడు మండలాల సీ–విజిల్ టీం నాయకులు, సభ్యులతో సమావేశం నిర్వహించారు. మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం మండలాలకు మూడు విడతలుగా నియమించిన 9 మంది సి విజిల్ టీం నాయకులు, సభ్యులతో పలు అంశాలపై సమీక్ష జరిపారు. ఈ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై స్పందించే తీరుపై పలు సూచనలు చేశారు. ఎన్నికల నియమావళి పరిధిలోకి వచ్చే అంశాలపై స్పందించాల్సిన తీరుతెన్నులను వివరించారు. కార్యక్రమంలో మండపేట తహసీల్దార్ సురేష్ బాబు, రామచంద్రపురం డివిజనల్ పంచాయతీ అధికారి ఎ.రాజు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలోకి పట్టాభి



ఎమ్మెల్సీ తోటతో పట్నాల పట్టాభిరామయ్య

కపిలేశ్వరపురం: మండలంలోని మాచర గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ చైర్మన్ పట్నాల పట్టాభిరామయ్య శనివారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. మండపేటలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పార్టీ కండువా కప్పి పట్టాభిరామయ్యను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పట్టాభిరామయ్య మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్న తీరులకు ఆకర్షితుడినై వైఎస్సార్‌సీపీలో చేరానన్నారు. ఎమ్మెల్యేగా తోటను, ఎంపీగా రాపాక వర ప్రసాదరావులను గెలిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వాసంశెట్టి విష్ణు, తదితర నాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ 'వంగా'కు పరామర్శ

కపిలేశ్వరపురం: మండలంలోని పడమర ఖండ్రిక మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వంగా శ్రీనివాస్ తండ్రి వంగా బ్రాహ్మడు (85) శుక్రవారం వృద్ధాప్యంతో మృతి చెందారు. ఆయనకు కుమారుడు శ్రీనివాస్, కనకలక్ష్మి, సుశీల, రత్నకుమారి అనే ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్‌ను శనివారం ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, ఏఎంసీ చైర్మన్ నక్కా సింహాచలం, అంగర సర్పంచ్ వాసా కోటేశ్వరరావు పరామర్శించారు.

పాఠశాలకు ఎడిబుల్ ఆయిల్ కంపెనీ సాయం



హెచ్‌ఎంకు సాయం చెక్‌ను అందజేస్తున్న పారిశ్రామికవేత్త ఆర్యన్ తదితరులు

మండపేట: పట్టణంలోని వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ హైస్కూల్ అభివృద్ధిని కాంక్షిస్తూ పట్టణానికి చెందిన మాధవి ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ డైరెక్టర్ వేగుళ్ల ఆర్యన్ రూ.15.50 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కంపెనీ కార్యాలయంలో శనివారం కంపెనీ సిబ్బంది రామిశెట్టి శ్రీహరి, వంకా ప్రసాద్‌లతో కలసి సాయం చెక్‌ను పాఠశాల హెచ్‌ఎం రేలంగి నాగ కుమార్‌కు అందజేశారు. తమ కంపెనీ సామాజిక సేవా బాధ్యతలో భాగంగా ఈ ఆర్థిక సాయాన్ని అందజేసినట్టు ఆర్యన్ తెలిపారు. సంబంధిత సాయంతో పాఠశాలలోని కళావేదిక, మరుగుదొడ్ల నిర్మాణాలకు వినియోగించనున్నట్టు హెచ్‌ఎం తెలిపారు. కంపెనీ యాజమాన్యాన్ని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



మండపేటలో వాలీబాల్ ఆడుతున్న పృథ్వీరాజ్

కపిలేశ్వరపురం: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని వైఎస్సా ర్‌సీపీ యువనేత తోట పృథ్వీరాజ్ అన్నారు. మండపేట పట్టణంలోని వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా ప్రారంభించిన వాలీబాల్ కోర్టును శుక్రవారం రాత్రి ఆయన సందర్శించారు. క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు వాలీబాల్ ఆడారు. ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తే సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన పృథ్వీరాజ్ తన ఆర్థిక సౌజన్యంతో ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేశారు. ఆయనకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గెడా శ్రీనివాస్, మండపేట యూత్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సామాన్యులకు టికెట్లు ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దే..



బత్తుల అప్పారావు

కె.గంగవరం: ప్రస్తుతం త్వరలో జరగనున్న ఎన్నికల్లో సామాన్యులకు ఎమ్మెల్యే అభ్యర్థులుగా అవకాశం ఇచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు, దళిత నాయకుడు బత్తుల అప్పారావు అన్నారు. మండల కేంద్రమైన కె.గంగవరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు ధనవంతులకే టికెట్లు ఇచ్చారని కానీ సీఎం జగన్ కేవలం ప్రజల మద్దతు ఉన్న సామాన్యులకు టికెట్లు ఇచ్చారన్నారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేక పార్టీలన్నీ ఏకం చేసి ఎన్నికలకు వస్తున్నారన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసి, ఎన్ని పార్టీలు ఏకమైనా గెలిచేది ప్రజల మద్దతు ఉన్న వైఎస్సార్ సీపీదే అన్నారు. ఎన్నికల తరువాత ప్రతిపక్ష పార్టీలన్నీ కనుమరుగైపోతాయని అభిప్రాయపడ్డారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలి



కాజులూరు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాష్

కాజులూరు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ భారీ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రంలో పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. కాజులూరు రైతుభవన్‌లో శనివారం పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. గ్రామ సర్పంచ్ దండంగి సరోజని అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకునేందుకు సీఎం జగనన్న అహర్నిశలు కృషి చేస్తున్నారని నవరత్నాల పథకంలో భాగంగా ఇచ్చిన హామీలతో పాటు అదనంగా మరో 50 కొత్త పథకాలు అమలు చేశారన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో దేశం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమైనప్పటికీ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపలేదన్నారు. జగనన్న సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. గ్రామాల్లో జగనన్న పథకాలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడ్డాయో వారికి వివరిస్తూ రానున్న ఎన్నికల్లో వారంతా ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో మండల గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్లు, పలు స్థానిక సంస్థల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలపై అవగాహన అవసరం



మండపేటలో రాజకీయ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఓటు నమోదు అధికారి



ఏడిదలో ఓటు ప్రాధాన్యతపై ర్యాలీ చేస్తున్న ఎంపీడీఓ తదితరులు

మండపేట: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల కమిషన్ పేర్కొన్న నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఓటర్లకు అవగాహన అవసరమని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి డీవీఎస్ ఎల్లారావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పార్టీ తాత్కాలిక కార్యాలయాలు, వాహనాలు, ర్యాలీల నిర్వహణ, సమావేశాలు, ఇంటింటి ప్రచార కార్యక్రమాలకు అనుమతులు ఎలాం పొందాలో వారికి అవగాహన కల్పించారు. పోలింగ్ రోజున 40 శాతం వైకల్యం కలిగిన ఓటర్లు, 85 ఏళ్ల పైబడిన వృద్ధులకు హోం ఓటింగ్ సదుపాయం ఉన్న విషయాన్ని సంబంధిత ఓటర్ల దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. సమావేశంలో ఓటు నమోదు సహాయాధికారి, తహసీల్దార్ ఎం.సురేష్, వైఎస్సార్ సీపీ ప్రతినిధిగా యరమాటి వెంకన్న బాబు, టీడీపీ ప్రతినిధి ఉంగరాల రాంబాబు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి వీవీ సాయిరామ్, తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పట్టణంలో అవగాహన ర్యాలీ

అర్హత ఉన్న ప్రతి వ్యక్తికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు ఎంపీడీఓ ఆర్. శ్రీదేవి అన్నారు. మండలంలోని ఏడిదలో శనివారం ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు పొందే విధి విధానాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీదేవి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించే కార్యాచరణ కొనసాగుతుందన్నారు. గ్రామంలో ఓటు ప్రాధాన్యత నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయాల కార్యదర్శిర్శులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్, వెలుగు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర సాయుధ బలగాల కవాతు

పట్టణంలోని పలు వార్డుల్లో కేంద్ర సాయుధ బలగాలు శనివారం కవాతు నిర్వహించాయి. సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛాయుతంగా ఓటు వేసుకునే వాతావరణాన్ని కల్పించడంలో భాగంగా గాంధీనగర్, గొల్లపుంత ఏరియాల్లో కవాతు నిర్వహించినట్టు పట్టణ ఏ ఎస్సై చిన్నారావు తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్య విధి అన్నారు.

ఇంటింటికీ వెళ్లి .. అభివృద్ధిని వివరించండి

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- మాచవరంలో వైఎస్సార్ సీపీ సమావేశం



మాచవరంలో పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్సీ, మండపేట వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తోట త్రిమూర్తులు

రాయవరం: పెత్తందార్ల కూటమి నుంచి పేదలను కాపాడేందుకు వైఎస్సార్ సీపీ శ్రేణులంతా సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్సీ, ఆ పార్టీ మండపేట ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని మాచవరంలో శనివారం నిర్వహించిన పార్టీ శ్రేణుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలంతా ఒకటికి రెండుసార్లు ప్రతి గడపకూ వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని వివరించడంతో పాటుగా, వారికి ఏమైనా ఇబ్బందులుంటే తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యకర్తలంతా రెండు నెలల పాటు కష్టపడితే ఐదేళ్ల పాటు ప్రజలకు మంచి చేసే అవకాశం మనందరికీ దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి మళ్లీ ధైర్యంగా ఓట్లు అడిగే హక్కు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నాయకుడికీ, కార్యకర్తకు ఇచ్చారన్నారు. ఎంపీపీ నౌడు వెంకటరమణ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, మండపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, పారిశ్రామికవేత్త సబ్బెళ్ల కాశీఈశ్వరరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలను పరిష్కరించగలిగే ఓర్పు, నేర్పు, సత్తా ఉన్న తోట త్రిమూర్తులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. సమావేశంలో సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, ఉప సర్పంచ్ పడాల వసంత్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ పలివెల శోభన, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లిడి రామారెడ్డి, పార్టీ సచివాలయ మండల కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణరెడ్డి, నేతలు మేడపాటి వెంకటరెడ్డి, పడాల శ్రీనివాసరెడ్డి, ద్వారంపూడి చినరెడ్డి, నల్లమిల్లి చంటిరెడ్డి, కొవ్వూరి అప్పారెడ్డి పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు

మాచవరంలో పలువురు టీడీపీ, జనసేనను వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సమక్షంలో చేరికలు జరిగాయి. తాడి రామారెడ్డి, తాడి అనిల్‌కుమార్‌రెడ్డి, సబ్బెళ్ల సతీష్‌రెడ్డి, పడాల కృష్ణారెడ్డి, సాదే సతీష్‌కుమార్, సాదే ప్రేమ్‌కుమార్ తదితరులు అధిక సంఖ్యలో కార్యకర్తలతో కలిసి పార్టీలో చేరారు. త్రిమూర్తులు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామారెడ్డి, సతీష్‌కుమార్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్సీ త్రిమూర్తుల విజయానికి శాయశక్తులా కృషి చేస్తామన్నారు.

ప్రజా ప్రభుత్వానికి మద్దతు పలకండి



తాపేశ్వరంలో పర్యటిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- తాపేశ్వరంలో ఇంటింటి ప్రచారం

మండపేట: ఐదేళ్లపాటు పేద, మధ్య తరగతి ప్రజలకు మేలు చేసిన ప్రజా ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కోరారు. మండలంలోని తాపేశ్వరంలో శనివారం ఆయన ఇంటింటి పర్యటన చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్సీ తోటకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతి పట్టారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని స్థాయిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. కరోనా వంటి విపత్కర కాలంలో సైతం ప్రజల పక్షాన నిలిచారన్నారు. అలాంటి ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట తనయుడు, యువనేత తోట పృథ్వీరాజ్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాసు, పార్టీ మండల కన్వీనర్ పిల్లా వీరబాబు, ఎంపీటీసీ సభ్యులు పంపన లక్ష్మి, పిల్లా రామలక్ష్మి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగిరెడ్డి రాంబాబు, ఏఎంసీ చైర్మన్ నక్కా సింహాచలం, పార్టీ నాయకులు సిరిపురపు శ్రీనివాస్, పెదపాటి సత్యనారాయణమూర్తి, గారపాటి అశోక్, పిల్లా సూరిబాబు, తోరం శ్రీను, ఈదర వీరాస్వామి, దాసరి లాజరు, బూర చిన్నా, అమ్ములు, దూళ్ళ కిరణ్, గ్రంధి సూరిపండు, మొగ్గవరపు రామం పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి సమాయత్తం కావాలి



ప్రచారాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్న మండల అధ్యక్షుడు పెట్టా శ్రీనివాస్ తదితరులు

కె.గంగవరం: ఏప్రిల్ 1వ తేదీ నుంచి మండలంలో జరిగే గ్రామ స్థాయి ఎన్నికల ప్రచారానికి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సమాయత్తం కావాలని వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కుందూరు, పాణింగపల్లి, పామర్రు, అముజూరు, యండగండి గ్రామాల్లో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1వ తేదీ ఉదయం కుందూరులో మధ్యాహ్నం యండగండి, పామర్రు, అముజూరు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ ఇంటింటి ప్రచారం చేస్తారని ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ సొసైటీ అధ్యక్షుడు అడపా నారాయణ స్వామి, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యుడు బత్తుల అప్పారావు, కోటిపల్లి సొసైటీ అధ్యక్షుడు సాదా వెంగళరావు, కుందూరు సర్పంచ్ పంపన సత్యానందం, మండల యువజన నాయకులు జుత్తుక శ్యాంప్రసాద్, బీసీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సంక్షేమం కోసం జగనన్నను మరోసారి సీఎం చేస్తాం



శీలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కార్యకర్తలు, నాయకులు

కాజులూరు: రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేస్తామని కాజులూరు మండలం శీల గ్రామానికి చెందిన కార్యకర్తలు పేర్కొన్నారు. శనివారం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఉప సర్పంచ్ వినకోటి కృష్ణమూర్తి, దొమ్మేటి కొండ తదితరులు మాట్లాడుతూ సీఎం జగనన్న పథకాల ద్వారా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూరిందన్నారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావాలని గ్రామంలో కార్యకర్తలంతా కుల, మతాలకు అతీతంగా ఐకమత్యంతో పని చేస్తున్నామన్నారు. అయితే గత రెండు రోజుల క్రితం సర్పంచ్ కోమలి వెంకటరమణ 100 మంది కార్యకర్తలతో టీడీపీలో చేరినట్టు కొన్ని పత్రికల్లో వార్తలొచ్చాయన్నారు. పలు ప్రలోభాలకు లోబడి సర్పంచ్ పార్టీ మారి ఉండవచ్చని అయితే ఆయనతో ఎవరూ పార్టీ మారి వెళ్లలేదన్నారు. గ్రామంలో కార్యకర్తలందరూ వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారన్నారు. మండల గ్రామాల్లో టీడీపీ నేతలు బలవంతపు పార్టీ మార్పిళ్లకు పూనుకుంటున్నారని వ్యక్తిగత ప్రయోజనాల కోసం కొందరు పార్టీలు మారిన ఓటర్లలో మార్పు ఉండదన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యప్రకాష్‌ను కలసిన ముస్లిం నేతలు




ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాష్‌ను కలిసిన ముస్లింలు

రామచంద్రపురం: పట్టణ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రామచంద్రపురం పట్టణానికి చెందిన ముస్లింలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్‌ని శనివారం మర్యాద పూర్వకంగా కలసి సూర్యప్రకాష్‌కు వారి పూర్తి మద్దతు తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ ముస్లింలకు అన్నివిధాలుగా పథకాలను అమలు చేశారని, సీఎం జగన్ మైనార్టీలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఈ మేరకు వైఎస్సార్ సీపీ అభ్యర్థి సూర్యప్రకాష్‌కు అండగా ఉంటూ గెలింపించుకుంటామన్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

ద్రాక్షారామలో రన్ ఫర్ జీసస్

రామచంద్రపురం రూరల్: ద్రాక్షారామ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఆరాధన చానల్ అధినేత రెవరెండ్ ఆకుమర్తి శామ్యూల్ పిలుపు మేరకు శనివారం ద్రాక్షారామలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించారు. యేసుక్రీస్తు పునరుత్థానం పురస్కరించుకుని వెలంపాలెం గ్రామం నుంచి ద్రాక్షారామ ప్రధాన రహదారిలో తోటపేట వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ద్రాక్షారామ, పరిసర ప్రాంతాల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు తాటికొండ కృపానందం, కోకన్వీనర్ పి.విజయరత్నం, రీజినల్ చైర్మన్ గంపల సత్యానందం, నక్కా సతీష్‌బాబు, వీఎస్ ప్రసాద్, వి.ఆశీర్వాదం, సుమారు 200 మంది వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించాలి



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సుధాసాగర్

రామచంద్రపురం: అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఉద్యో గస్తులు, ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి, రెవిన్యూ డివిజినల్ అధికారి ఎస్.సుధాసాగర్ అన్నారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుపై సమీక్ష నిర్వహించారు. ఆర్డీవో మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుపై చర్చించారు. ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేసినప్పటి నుంచి కోడ్ అమలుల్లోకి వచ్చిందన్నారు. దీని ప్రకారం ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే లౌడ్‌స్పీకర్లు, ఇతర ప్రచారాలు నిర్వహించాలని, సమయం మించిన తరువాత నిర్వహించరాదన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి ప్రచారం నిమిత్తం ఉపయోగించే వాహనాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో భాగంగా వినియోగించే వాహనాల సమావేశాలకు అనుమతులు ఇచ్చుటకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో మే 11వ తేదీ వరకు 24 గంటలు సింగిల్ విండో అందుబాటులో ఉంటుందన్నారు. ఓటరు జాబితాలో 85 సంవత్సరాలు వయస్సు పైబడిన వారు అంగవైకల్యంతో బాధపడుతూ సదరం సర్టిఫికెట్ ఉండి ఓటరు జాబితా పోర్టల్ నందు పీడబ్ల్యూగా నమోదై ఉన్న వారికి ఇంటి వద్ద నుంచే ఓటు వేసుకునే అవకాశం కల్పించబడుతుందన్నారు. ఏప్రిల్ 15వ తేదీ వరకు కొత్త ఓటు హక్కును నమోదు చేయించుకునే అవకాశం ఉందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత కాలం ప్రయాణికులు రూ.50 వేలకు మించి సొమ్ములను తీసుకుని ప్రయాణం చేయరాదని, ఒక వేళ రూ.50 వేలకు మించి సొమ్ము తీసుకువెళ్లవలసి వచ్చిన యెడల సంబంధిత బ్యాంకు రశీదులను పత్రాలను తనిఖీ అధికారులకు చూపించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌కు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించుటకు రిటర్నింగ్ అధికారి కార్యాయలంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారని, కంట్రోల్ రూం ఫోన్ 08857–245166 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదులు తెలియజేయాలని, అదే విధంగా 9618433012 మొబైల్ నంబర్‌కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదులను తెలియజేవచ్చన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ, సీపీఐ, బీఎస్పీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.